Reg. No. 1118. కొకావం

దినపత్రికలదా.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO — Editor : S. SAMBHU PRASAD

Vol. 29. Andhra Patrika Madras, Saturday, 27-3-43 No. 314

సగోత్ర సప్రవర వివాహాలు

భారత అసెంబ్లీలో దేశముఖు గారి బిల్లు

ఢిల్లీ, మార్చి 26:—

సగోత్రములోనివారు గాని సమాన ఋషి ప్రవరలుగలవారు గాని వివాహాలుచేసుకుంటే అట్టి హిందూ వివాహాలు నూన్యమని హిందువులలోని ఒకే కులములో అంతశ్శాఖలకు చెందినవారు పరస్పరము వివాహాలు చేసుకుంటే అట్టి వివాహములున్నూ చెల్లదగినవేయని శాసించుటకు ఒక బిల్లును దేశముఖుగారు నేడు ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపాదించిరి.

దేశముఖ్ గారు

చట్టమును ప్రతిపాదిస్తూ దేశముఖుగారిట్లు చెప్పిరి:— ఇటువంటి వివాహాలు చేసికోదలంచినవారు సివిలువివాహం చేసికోవచ్చునని కొందరు వాదించుచున్నారు. కాని సివిలువివాహం చేసికొన్నవారు జాయింటు హిందూకుటుంబంలో నుంచి వేరుపోవలసినవారనుకున్నాడు. తన సివిలు హక్కును (జాయింటు హిందూ కుటుంబ భాగస్వామ్యమును) గోల్పోయి విడిగా ఉండవలసిన వారనుకున్నాడు.

రావుకమిటీవారి నివేదికలో సూచింపబడిన హిందూ వివాహధర్మచట్టమును యీ అసెంబ్లీలో త్వరలోనే ప్రతిపాదించెదమని గౌరవప్రభుత్వమువారు చెప్పిన యెడల, నేను ఇప్పుడు ప్రతిపాదించిన ఈ చట్టమును ఉపసంహరించుకొనెదను.

రావుకొచేదేశముఖ్ గారు బిల్లుపై మాట్లాడుచు ఇట్లు చెప్పిరి:—రావు కమిటీ నివేదికలోని హిందూ వివాహ చట్టమును ప్రభుత్వమువారు త్వరలోనే అసెంబ్లీ సమావేశంలో ప్రతిపాదించే యెడల, అసెంబ్లీ మెంబర్లు దానిని తప్పకుండా ఆమోదించెదరని నేను చెప్పగలను. ఆచట్టము వచ్చే యెడల, దేశముఖుగారు ప్రతిపాదించిన బిల్లర మార్పులు అవసరం. భారత దేశ స్త్రీలకు సర్వత్రా ముఖమైన వివాహ నిబంధనల మార్పు కావలెను గాని చిల్లరమార్పులు శకలములుగా అక్కరలేదు.

ప్రభుత్వపక్షపు నిర్ణయం

సర్ సుల్తాన్ అహమ్మదుగారు (లా మెంబరు) ప్రభుత్వముతరఫున ప్రస్తుత్తరమిచ్చుచు ఇట్లు చెప్పిరి:— పూర్వాచారపక్షమువారి అభిప్రాయములను హూచా గుమించకలసియున్నది. రావు కమిటీ బిల్లును నేను ప్రతిపాదించజాలను. కాని, తగిన తరుణము వగానే అది ప్రతిపాదింపబడును. ప్రస్తుతం నేను దేశముఖుగారి బిల్లును ప్రతిఘటిస్తున్నాను.

దేశముఖుగారు తమ ప్రతిపాదనను ఉపసంహరించుకొనిరి.

దేశముఖుగారి ప్రకటన

డాక్టర్ జి. వి. దేశముఖుగారు యీక్రింది రీతిగా ఒక ప్రకటనచేసిరి.

"అసెంబ్లీ వ్యవహారములయందు నేను జోక్యంగొనుటలేదు. ఇదివరకే నామాలేనివారసత్వపు చట్టము విషయములో సభ్యులు కొందరు భ్రమ ప్రమాద ప్రసంగములు చేయుచున్నారు. కాంగ్రెసుపార్టీ ప్రతినిధులు అసెంబ్లీ సభలో హాజరైనయెడల, యీ చట్టమును కాంగ్రెసు పార్టీ సభ్యులు ప్రతిఘటించియుండెడివారే యని పలుకుచున్నారు. హిందూస్త్రీలకు పూర్తియైన వారసత్వపు హక్కులను నేనా చట్టములో ప్రారంభములోనే నిర్ణయించియుంటిని. అప్పుడు కాంగ్రెసు పార్టీవారును చట్టమును ఆమోదించియుండిరి. హిందూస్త్రీలకు విడాకులిచ్చు హక్కున్నూ, మళ్లీ వృత్తిపాందేహక్కున్నూ, తాపురముండుటకు కుటుంబ భవనములో హక్కున్నూ ఉండవలెనని ఆ చట్టములో కోరబడెను. కరాచీలో కాంగ్రెసు సభవారు చేసిన తీర్మానము ప్రకారముగా, జాతి మత స్త్రీపురుషవిభేదములేకుండా అందరికీ సమానహక్కు స్వాతంత్ర్యము ఉండవలెనని నిర్వచింపబడెను. కాంగ్రెసుకు ప్రతికూలైనవారు, కాంగ్రెసుపార్టీవారు హాజరులేని సందర్భములో వారిని నిరసించుచు మాట్లాడుచున్నారు.

హిందూస్త్రీలకు కొన్ని సందర్భములలో ప్రత్యేకంగా నివాసౌకర్యము నొసంగుటకును, పునర్వృత్తిచ్చుటకును ప్రత్యేక వివాహచట్టమును సవరించుటకై ఉద్దేశింపబడిన దేశముఖుగారి చిత్తుచట్టములను అసెంబ్లీ కార్యక్రమములోనుంచి ఎత్తివేయకుండా ప్రతిపాదింపబడవలసిన చిత్తుచట్టముల జాబితాలో నిల్వఉంచుటకు, అసెంబ్లీ సభవారు అంగీకరించిరి. నిల్వ ఉంచవలసినదిగా తీర్మానమును ప్రతిపాదించుటకు దేశముఖుగారు నేడు అసెంబ్లీ సభకు హాజరైరి.

అ. భా. మెడికలు కవున్సిలులో లైసెన్సియేట్లను చేర్చకోవలెను

మెడికల్ కాలేజీలపై అఖిల భారత మెడికలు కవున్సిలు అజమాయిషీ అధికారమును చలాయించుచున్నరీతిగానే మెడికల్ స్కూళ్లమీదకూడా అజమాయిషీ అధికారమును కలిగియుండే నిమిత్తమై మెడికల్ స్కూళ్లలో చదివి ఉత్తీర్ణులయ్యే మెడికల్ లైసెన్సియేట్లనుకూడా అఖిలభారత మెడికల్ కౌన్సిలులో చేర్చుకొనుటకుగా అ. భా. మెడికల్ కౌన్సిలు చట్టమును సవరించవలెనని కౌజీంగారు చిత్తుచట్టమును ప్రతిపాదించిరి. ఈ చిత్తుచట్టము అసెంబ్లీ సభలో నిరాకరింపబడెను.

మెడికల్ కాలేజీలో చదివే వారితో సమానంగా మెడికల్ స్కూళ్లలో చదివే వారికి కూడా శిక్షణ యివ్వబడుచున్నదని సత్యలింగంగారు వాదించిరి.

విద్యాశాఖా కార్యదర్శియగు మైసూరు చట్టమును ప్రతిఘటించుచు ఇట్లు చెప్పిరి.

ఈ చిత్తుచట్టమువల్ల లైసెన్సియేట్లకు లభించే హోదాస్థితి ఏమీన్నీ లేదు. ఈ బిల్లు అటువంటి ఉచ్చస్థితిని కల్పించుటకోరకే ఉద్దేశింపబడినది. కాని ఆప్రయోజనం యీ బిల్లుల సిద్ధించుటలేదు. కనుక యీ బిల్లును నేను ప్రతిఘటించుచున్నాను.

ఫెడరేషన్ కై ప్రయత్నింపవలెను

విద్యా, ఆరోగ్య, భూశాఖల సభ్యులు సర్ జోగీంద్రసింగు గారిట్లు చెప్పిరి:—

ఫెడరేషను యేర్పరుపవలెనని కోరుటకు దేశప్రజలందరు యేకము కావలెను. ఇప్పుడు కార్యవర్గములో చాలమంది భారతీయులుండుటచేత ముందు ప్రభుత్వము పూర్తిగా భారతీయుల వశమునకుండునని స్పష్టమగుచున్నది. ప్రపంచశాంతి నేర్పరుచు మహాకార్యమున యిప్పుడు భారతదేశము, బ్రిటను భాగస్వాములుగా నున్నవి. ఈ భాగస్వామ్యమువలన ప్రపంచశాంతి యేర్పడుట మాత్రమే గాక, భారతదేశమునకు స్వాతంత్ర్యము గూడ లభించును. ముందు భారతదేశ మనేక కష్టములు నెదుర్కొనవలసియుండును. ఈ కష్టములను కొలంచుటకు ఫెడరేషనే తారకము. స్వాతంత్ర్యము లభించువరకు మనము క్రమక్రమముగా ఫెడరేషనును బలపరుచుకొనవలెను. యుద్ధానంతరము విద్యావిధానమును పునర్నిర్మించవలసి యుండును. సరియైన విద్యావిధాన మేర్పడుటకు నాశాఖవారు సంపూర్ణముగా తోడ్పడెదరు.

ఆహారస్థితి చక్కబరుపవలెను

ఆహార సమస్యను పరిష్కరింపవలెననియు, కార్మికుల స్థితిగతులను చక్కబరుపవలెననియు రాయ్‌బహద్దూర్ ఎస్. కే. దానుగారు కోరిరి.

భరింపజాలనంత వ్యయమును భారతదేశమున కంటగట్టరాదనియు భారతదేశము చెల్లింపవలసిన యుద్ధఖర్చు కొంత పరిమితి యేర్పరుపవలెననియు పాద్ షా గారు చెప్పిరి. మహమ్మదీయులు అల్లరులలో పాల్గొనలేదు. వివిధ ప్రభుత్వమువారు మహమ్మదీయులను అందరితోబాటుగానే చూచుచున్నారు. ఉద్యోగములలో తగినంతమంది మహమ్మదీయులులేరు నారిసంఖ్య తగ్గినదని గూడను అని పాద్ షా గారు చెప్పిరి.

కర్నల్ సర్. హిసామద్దీన్

కర్నల్ సర్. హిసామద్దీన్ గారు, ఫైనాన్సుబిల్లును సమర్థించుచు మిత్రమండలి విజయముల విషయమై ప్రస్తావించి భారతదేశమునకు స్వాతంత్ర్యము లభింపవలసినచో మిత్రమండలివారు జయింపవలెనని చెప్పెను. సరిహద్దు రాష్ట్రపరిపాలనమును ఆయన కొనియాడెను.

యుద్ధపరిశ్రమల నభివృద్ధి చేయలేదు

భారతదేశములో యుద్ధపరిశ్రమల నభివృద్ధి చేయకపోవుటచేత విమానములు మున్నగువానిని విదేశములనుండి తెప్పించుకొనవలసివచ్చుచున్నది. పాలనులవల వినియోగమును ముందేర్పడు భారత ప్రభుత్వమునకు వదలవలసినది. యుద్ధానంతర పునర్నిర్మాణము విషయమై ప్రభుత్వమువారు అరకొరగా ప్రయత్నించుచున్నారు గాని హృదయపూర్వకమగు ప్రయత్నములు చేయుటలేదు. ప్రభుత్వమువారు నెండి బంగారు అన్నుట ఆక్షేపణీయము. యిట్టి అమ్మకములవల్ల నష్టము కలుగలేదని చెప్పుటకు ప్రభుత్వమువారు భిడియపడుచున్నారు, అని కలికర్ గారు చెప్పిరి.

అధికారము ప్రజల హస్తగతము చేయు బిలులేదు

సభానాయకుడగు ఉస్మాన్ గారు చర్చకు ఈ క్రింది విధముగ ప్రత్యుత్తరమిచ్చిరి:—

రాజకీయ ప్రతిష్టంభనమును తొలగింపనందులకు బ్రిటిష్ ప్రభుత్వమువారిని తప్పుబట్టుటవల్ల ప్రయోజనములేదు. సమస్యను పరిష్కరించుకొనవలసినవారు భారతీయులే. ముఖ్యపార్టీలవారికి వికముత్యము లేనప్పుడు బ్రిటిషువారికి ప్రతికూలురను, జపానువారికి అనుకూలురను పార్టీవారికి అధికారము సంక్రమింపజేయుటవలన దేశము అల్లకల్లోలమై పోవును. దేశము తయారు చేయుటకు మహమ్మదీయులు వేరైపోవుట మాత్రము తప్పదు. ప్రతిష్టంభనము తొలగించుటకు మహమ్మదీయులు గూడ ప్రయత్నింపవలెను.

అరువు, కవులు సహాయము, పౌనునిలువలు, మారకపుదేలు నోట్ల నెలావుణి హెచ్చించు విషయమున ప్రభుత్వమువారవలంబించుచున్న పద్ధతులను విమర్శించి యుద్ధానంతరము సమగ్రమగు విద్యావిధానము నేర్పరచుటకై ఒక కమిషను నేర్పరుపవలెనని సభ్యులు కోరిరి.

ఫెడరేషన్ కై ప్రయత్నింపవలెను

విద్యా, ఆరోగ్య, భూశాఖల సభ్యులు సర్ జోగీంద్రసింగు గారిట్లు చెప్పిరి:—

ఫెడరేషను యేర్పరుపవలెనని కోరుటకు దేశప్రజలందరు యేకము కావలెను. ఇప్పుడు కార్యవర్గములో చాలమంది భారతీయులుండుటచేత ముందు ప్రభుత్వము పూర్తిగా భారతీయుల వశమునకుండునని స్పష్టమగుచున్నది. ప్రపంచశాంతి నేర్పరుచు మహాకార్యమున యిప్పుడు భారతదేశము, బ్రిటను భాగస్వాములుగా నున్నవి. ఈ భాగస్వామ్యమువలన ప్రపంచశాంతి యేర్పడుట మాత్రమే గాక, భారతదేశమునకు స్వాతంత్ర్యము గూడ లభించును. ముందు భారతదేశ మనేక కష్టములు నెదుర్కొనవలసియుండును. ఈ కష్టములను కొలంచుటకు ఫెడరేషనే తారకము. స్వాతంత్ర్యము లభించువరకు మనము క్రమక్రమముగా ఫెడరేషనును బలపరుచుకొనవలెను. యుద్ధానంతరము విద్యావిధానమును పునర్నిర్మించవలసి యుండును. సరియైన విద్యావిధాన మేర్పడుటకు నాశాఖవారు సంపూర్ణముగా తోడ్పడెదరు.

ఆహారస్థితి చక్కబరుపవలెను

ఆహార సమస్యను పరిష్కరింపవలెననియు, కార్మికుల స్థితిగతులను చక్కబరుపవలెననియు రాయ్‌బహద్దూర్ ఎస్. కే. దానుగారు కోరిరి.

భరింపజాలనంత వ్యయమును భారతదేశమున కంటగట్టరాదనియు భారతదేశము చెల్లింపవలసిన యుద్ధఖర్చు కొంత పరిమితి యేర్పరుపవలెననియు పాద్ షా గారు చెప్పిరి. మహమ్మదీయులు అల్లరులలో పాల్గొనలేదు. వివిధ ప్రభుత్వమువారు మహమ్మదీయులను అందరితోబాటుగానే చూచుచున్నారు. ఉద్యోగములలో తగినంతమంది మహమ్మదీయులులేరు నారిసంఖ్య తగ్గినదని గూడను అని పాద్ షా గారు చెప్పిరి.

కర్నల్ సర్. హిసామద్దీన్

కర్నల్ సర్. హిసామద్దీన్ గారు, ఫైనాన్సుబిల్లును సమర్థించుచు మిత్రమండలి విజయముల విషయమై ప్రస్తావించి భారతదేశమునకు స్వాతంత్ర్యము లభింపవలసినచో మిత్రమండలివారు జయింపవలెనని చెప్పెను. సరిహద్దు రాష్ట్రపరిపాలనమును ఆయన కొనియాడెను.

యుద్ధపరిశ్రమల నభివృద్ధి చేయలేదు

భారతదేశములో యుద్ధపరిశ్రమల నభివృద్ధి చేయకపోవుటచేత విమానములు మున్నగువానిని విదేశములనుండి తెప్పించుకొనవలసివచ్చుచున్నది. పాలనులవల వినియోగమును ముందేర్పడు భారత ప్రభుత్వమునకు వదలవలసినది. యుద్ధానంతర పునర్నిర్మాణము విషయమై ప్రభుత్వమువారు అరకొరగా ప్రయత్నించుచున్నారు గాని హృదయపూర్వకమగు ప్రయత్నములు చేయుటలేదు. ప్రభుత్వమువారు నెండి బంగారు అన్నుట ఆక్షేపణీయము. యిట్టి అమ్మకములవల్ల నష్టము కలుగలేదని చెప్పుటకు ప్రభుత్వమువారు భిడియపడుచున్నారు, అని కలికర్ గారు చెప్పిరి.

అధికారము ప్రజల హస్తగతము చేయు బిలులేదు

సభానాయకుడగు ఉస్మాన్ గారు చర్చకు ఈ క్రింది విధముగ ప్రత్యుత్తరమిచ్చిరి:—

రాజకీయ ప్రతిష్టంభనమును తొలగింపనందులకు బ్రిటిష్ ప్రభుత్వమువారిని తప్పుబట్టుటవల్ల ప్రయోజనములేదు. సమస్యను పరిష్కరించుకొనవలసినవారు భారతీయులే. ముఖ్యపార్టీలవారికి వికముత్యము లేనప్పుడు బ్రిటిషువారికి ప్రతికూలురను, జపానువారికి అనుకూలురను పార్టీవారికి అధికారము సంక్రమింపజేయుటవలన దేశము అల్లకల్లోలమై పోవును. దేశము తయారు చేయుటకు మహమ్మదీయులు వేరైపోవుట మాత్రము తప్పదు. ప్రతిష్టంభనము తొలగించుటకు మహమ్మదీయులు గూడ ప్రయత్నింపవలెను.

అరువు, కవులు సహాయము, పౌనునిలువలు, మారకపుదేలు నోట్ల నెలావుణి హెచ్చించు విషయమున ప్రభుత్వమువారవలంబించుచున్న పద్ధతులను విమర్శించి యుద్ధానంతరము సమగ్రమగు విద్యావిధానము నేర్పరచుటకై ఒక కమిషను నేర్పరుపవలెనని సభ్యులు కోరిరి.

ఫెడరేషన్ కై ప్రయత్నింపవలెను

విద్యా, ఆరోగ్య, భూశాఖల సభ్యులు సర్ జోగీంద్రసింగు గారిట్లు చెప్పిరి:—

ఫెడరేషను యేర్పరుపవలెనని కోరుటకు దేశప్రజలందరు యేకము కావలెను. ఇప్పుడు కార్యవర్గములో చాలమంది భారతీయులుండుటచేత ముందు ప్రభుత్వము పూర్తిగా భారతీయుల వశమునకుండునని స్పష్టమగుచున్నది. ప్రపంచశాంతి నేర్పరుచు మహాకార్యమున యిప్పుడు భారతదేశము, బ్రిటను భాగస్వాములుగా నున్నవి. ఈ భాగస్వామ్యమువలన ప్రపంచశాంతి యేర్పడుట మాత్రమే గాక, భారతదేశమునకు స్వాతంత్ర్యము గూడ లభించును. ముందు భారతదేశ మనేక కష్టములు నెదుర్కొనవలసియుండును. ఈ కష్టములను కొలంచుటకు ఫెడరేషనే తారకము. స్వాతంత్ర్యము లభించువరకు మనము క్రమక్రమముగా ఫెడరేషనును బలపరుచుకొనవలెను. యుద్ధానంతరము విద్యావిధానమును పునర్నిర్మించవలసి యుండును. సరియైన విద్యావిధాన మేర్పడుటకు నాశాఖవారు సంపూర్ణముగా తోడ్పడెదరు.

ఆహారస్థితి చక్కబరుపవలెను

ఆహార సమస్యను పరిష్కరింపవలెననియు, కార్మికుల స్థితిగతులను చక్కబరుపవలెననియు రాయ్‌బహద్దూర్ ఎస్. కే. దానుగారు కోరిరి.

భరింపజాలనంత వ్యయమును భారతదేశమున కంటగట్టరాదనియు భారతదేశము చెల్లింపవలసిన యుద్ధఖర్చు కొంత పరిమితి యేర్పరుపవలెననియు పాద్ షా గారు చెప్పిరి. మహమ్మదీయులు అల్లరులలో పాల్గొనలేదు. వివిధ ప్రభుత్వమువారు మహమ్మదీయులను అందరితోబాటుగానే చూచుచున్నారు. ఉద్యోగములలో తగినంతమంది మహమ్మదీయులులేరు నారిసంఖ్య తగ్గినదని గూడను అని పాద్ షా గారు చెప్పిరి.

కర్నల్ సర్. హిసామద్దీన్

కర్నల్ సర్. హిసామద్దీన్ గారు, ఫైనాన్సుబిల్లును సమర్థించుచు మిత్రమండలి

(4 - వ పేజి చూడుడు)

జపానును జయించువరకు

బ్రిటను పోరాడునని చైనాకు ఈడెను అభయము

అన్నాపోలిస్ (మేరీలాండు) మార్చి 26:—

బ్రిటిషు విదేశాంగమంత్రియగు యీడెను గారు అమెరికా సంయుక్తరాష్ట్రములలోని మేరీలాండురాష్ట్రపు శాసనసభకు అన్నాపోలీసునగరంలో హాజరై ఆ శాసనసభలో ఇట్లుపన్యసించిరి:—

అమెరికా సంయుక్తరాష్ట్రమున్నూ, బ్రిటిషు సామ్రాజ్యమున్నూ, చైనాయున్నూ రక్షయనున్నూ ఒక్కటిగా ఏర్పడి, యీ స్వతంత్రరాజ్యాలకూటం యుద్ధవిజయానంతరం ప్రపంచశాంతి రక్షణకు పూనుకొనవలెను. ప్రపంచశాంతిని కాపాడుటకున్నూ ప్రపంచంలో వ్యక్తి స్వాతంత్ర్యమును కాపాడుటకున్నూ తగినంత అంతర్జాతీయ సైనికబలము ఉండాలి. పరస్పరంగా రెండు రాజ్యాలు స్నేహం కొన్న ఒడంబడికను ఆ రెంటిలో ఒక రాజ్యంవారు ఉల్లంఘించడం ఇకముందు ఎన్నడూ జరుగకూడదు. అట్టి ప్రమాణ పత్రోల్లంఘనమును ప్రపంచమిక సహింపజాలదు. ఏ రాజ్యంలో నైనాసరే ఎవడో ఒక నాయకుడు బయలుదేరి తన దేశ ప్రజలను ఇకముందు యుద్ధాలకు పురికొల్పుట సాధ్యం కాకూడదు. కయ్యములకు కాలుదువ్వే రాజ్యాల ఆయుధబలమును లెక్కించి ఆయుధ విసర్జనము చేయించవలెను. యుద్ధములో మిత్రమండలి జయించేవరకు యుద్ధమునుసాంతంగా సాగించవలెను. మన శత్రుపక్షంలో చేరిన అన్ని రాజ్యాలున్నూ పూర్తిగా మనకులొంగి లొబడేవరకు మిత్రమండలి సేనలు పైకెత్తివి కత్తిని కిందకుదింపవు.

చైనాకు వాగ్దానము

జపానును పూర్తిగా ఓడించేవరకు బ్రిటిషువారు పోరాటమును చాలించరు. అని చైనాకు వాగ్దానముచేయుచున్నాము. ఈ సంగ్రామంలోని ఉన్నతలోపస్థ యింకా రాలేదు. పశ్చిమరంగంలోను ప్రాచ్య రంగంలోను మన శత్రువులను జయించుటకింకను చాలా దారుణమైన యుద్ధం మున్ముందు జరుగవలసియున్నది. మనము సర్వశక్తులను వినియోగించి కృషిచేస్తే అంత్యవిజయమును శీఘ్రపరచిన పనిలేదు.

గ్రీసుకు అభయహస్తము

బ్రిటిషువారు గ్రీసుకు అభయహస్తము నిచ్చియుండిరి. గ్రీసుదేశీయులు చూపిన శౌర్యసాహసములు ఇతిహాసప్రసిద్ధములైయున్నవి. ప్రపంచమెన్నడును మరచిపోజాలదు. బ్రిటిషువారు తమ శక్తికొలది గ్రీసుకు సహాయము చేసియుండిరి. అటువంటి అభిమాన భాజనులైన మిత్రులను చైనావారికికూడా సహాయంచేయుటకై 1941 సంవత్సరంలో చైనా బర్మాగోడ్డును మేము తెరచియుంటిమి మాసంకల్పదేశములను చైనావారు శంకింపనందుకుగాక! పెక్కుసంవత్సరాలనుండియు చైనావారు తమ శత్రువుల నెల్లను ఎదిరించి పోరాడుచున్నారో మేము చూడవలసినది. జపానువారు అనేక అధునాతన యంత్రాయుధ సాధనములను తీసికొని వచ్చి చైనాలో యుద్ధంచేస్తున్నప్పటికీ, వారిని ప్రతిఘటించుటకు చైనాకు అటువంటి బలసంపత్తి తగినంత లేకపోయినప్పటికీ, అసమాన శూరులై చైనావారు పోరాడుచునే యున్నారు. చైనాయొక్క పైర్నిష్ఠ స్థైర్యము లేమియు చలించలేదు. బర్మా-చైనారోడ్డు తిరిగి తెరువబడే కాలమాసన్నమగుచున్నది.

ఆరువుకవులు విధానం

ఆరువు కవులు సక్రమ పద్ధతి ఏకముఖంగా మాత్రమే జరుగుటలేదు. ఒక దేశము ఇంకొక దేశానికి సప్లయిచేయదగిన సరకులను పరస్పరముగా సప్లయి చేయుచున్నది. ప్రజాస్వామ్య రాజ్యాల కన్నింటికి అమెరికా సంయుక్తరాష్ట్రాలు ఆయుధసామగ్రులను సప్లయి చేయుచున్న ఆయుధాగారములే ఉన్నది. కాని బ్రిటనుకూడా రష్యాకున్నూ ఇతర మిత్రరాజ్యాలకున్నూ సామగ్రులను సప్లయి చేయుచున్నది. ఇతర రాజ్యాలలో ఉన్న అమెరికను సేనలకున్నూ, అమెరికా సంయుక్తరాష్ట్రములకుకూడా బ్రిటిషువారు సామగ్రులను సప్లయి చేయుచున్నారు.

యుద్ధానంతర సమస్యలు

యుద్ధాలు జరిగిన పిమ్మట సంభవించే దురవస్థలను గమనించి చూచినయెడల ఒక ముఖ్యమైన గుణపాఠము కన్పించుచున్నది ఏ దేశమున్నూ తన పరిహద్దులను దాటి ఇతర దేశాల వారుగాని ఇతర దేశాల సామగ్రులుగాని రాకూడదని, గిరిగీసికొనియుండుటకు వీలులేదు. ఆ విధంగా గిరిగీసికొని ఉండేయెడల ఏజాతి యున్నూ భద్రంగా జీవింపజాలదు.

ఈ మహాసంగ్రామంలోనూ, సంగ్రామానంతరమున్నూకూడా అమెరికా, ఇంగ్లండు, రష్యా, చైనా రాజ్యాలు కలిసిమెలిసి వ్యవహరించాలి. క్రమశాంతినిరక్షించవలెనంటే ఏ దేశములోనైనను ప్రజలను రెచ్చగొట్టుకుట్రలు పెట్టి ప్రజాస్వామ్యకుడ్వేషాన్నూ తలయెత్తకుండా కట్టుదిట్టము చేయవలెను. జర్మనీ నాయకుడుదయించి ప్రపంచమును మహాసంక్షోభముపాలు చేయకుండా చూడాలి. కాబట్టి ఈరీతిగా కయ్యములకు కాలుదువ్వే జాతులవారి ఆయుధబలమును నిర్బంధవిధిగా తగ్గించి వారిచే ఆయుధవిసర్జనము చేయించవలెను.

(2 వ పేజీ చూడుడు)

బెంగాలుపై జపాను విమానదాడి

ఢిల్లీ, మార్చి 26:—

నిన్న సాయంకాలం, కొన్ని జపాను విమానాలు బెంగాలు రాష్ట్రంలోని ఆగ్నేయ భాగంలో ఉన్న ఒక విమానాశ్రయంమీద బాంబులు వేసెను. కొంత సామ్మునష్టము కొంత జనహాని కలిగెనని తెలియుచున్నది.

మెమొరాండు వార్త నిరాధారమైనది

నాగపూరు, మార్చి 26:—

సి. రాజగోపాలాచారిగారు ఢిల్లీపోవుచున్నపుడు నాగపూరు స్టేషనువద్ద ఓరియంటుప్రెసు విలేఖరి సందర్శించి మాట్లాడుచుండగ, నాయకుల సభవారు వైస్రాయికి ప్రణాళిక దాఖలు చేయుదురనుట సరికాదనియు, గాంధిని చూచుటకు సౌకర్యములను గూర్చి చర్చించుతురనియు, గాంధిని జాతుల ప్రతిష్టంభనం తొలగించు సాధనమగుట కొరకేననియు చెప్పిరి.

సి. ఆర్. గారు ఢిల్లీ వచ్చారు

ఢిల్లీ, మార్చి 26:—

సి. రాజగోపాలాచారిగారు యీరాత్రి ఢిల్లీ వచ్చారు. కే. ఎం. మున్షీ గారుకూడా త్వరలోనే వస్తారని తెలిసింది.

సి. ఆర్. గారు అలహాబాదు వెళతారు

ఢిల్లీ, మార్చి 27:—

అలహాబాదులోవున్న సర్ తేజబహదరు సప్రూగారితో మాట్లాడేందుకు సి. రాజగోపాలాచారిగారు యీరాత్రి ఢిల్లీనుంచి అలహాబాదు వెళతారని నీ మీరు బొంబాయి నుండి ఢిల్లీ రావద్దు అని బొంబాయిలో వున్న కే. ఎం. మున్షీగారికి సి. ఆర్. గారివాళ్ళ టెలిగ్రాం యిచ్చారనిన్నీ తెలిసింది,

స్వతంత్రనాయకులలో కొందరు గాంధిగారితో మాట్లాడడానికి అనుమతి నియ్యవలెనని రాజప్రతినిధిని కోరడమే యీ ప్రతినిధివర్గంవారి ముఖ్యోద్దేశమని తెలిసింది

(యు. ప్రె.)

శ్రీ గోపాలరెడ్డిగారి విడుదల వెంటనే అరెస్టు

బల్లారి మార్చి 26:—

మాజీమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి గారు గత అక్టోబరు మాసంలో డిఫెన్సు నిబంధనలక్రింద ఆరునెలల శిక్ష విధింపబడిరి. ఈనెల 25 వ తేదీ వీరు విడుదలచేయబడిరి. వెంటనే తిరిగి అరెస్టుకాబడి వేలూరుజైలుకు ఆ సాయంత్రమే గొంపోబడినట్లు తెలియుచున్నది.

రాజప్రతినిధి కార్యవర్గం

భారతీయులసంఖ్య అధికమైనందున కల్గిన అనర్థం

(మా ప్రత్యేకవిలేఖరి)

న్యూఢిల్లీ, మార్చి 26:—

సభానాయకుడగు ఉస్మాన్ గారికిని, ప్రభుత్వ ప్రతిపక్ష సభ్యులకును వాగ్యుద్ధము జరుగుటచేత నేడు స్టేట్ కౌన్సిలుసభలో ఆపరిమితమైన ఉద్రేకము ప్రబలియుండెను. ఈ ఉద్రేకభావము వోటింగు సమయమున కార్యరూపము దాల్చెను. ఫైనాన్సుబిల్లు మొదటిరీడింగులోను మూడవ రీడింగులోను గూడ ప్రజాప్రతినిధి సభ్యులందరు బిల్లుకు వ్యతిరేకముగా వోట్లనిచ్చిరి.

భారతదేశములో ప్రజాప్రతినిధి ప్రభుత్వ విధానము ఆపజయము గాంచెను అని త్రోత్రవాదమును సర్. ఉస్మాన్ గారు బయలుదేరదీసిరి. మామూలుమాదిరిగా ఆతడు కాంగ్రెసుపై ధ్వజమెత్తెను.

హోం డిపార్టుమెంటువారి ఆరోపణలకు ప్రత్యుత్తర మొసంగుచు సప్రూ ప్రభృతులు పలువాలు నంగీకరించి ప్రభుత్వవిధానమును తీవ్రముగా విమర్శించిరి. ఉస్మాన్ గారి ఉపన్యాసమునకు ప్రత్యుత్తరముగా కార్యవర్గ విస్తరణము అనర్థదాయకముగా పరిణమించెనని వారు చెప్పిరి.

స్వాతంత్ర్యము లభింపవలసినచో యిప్పుడే లభింపవలెనుగాని యుద్ధానంతరము రాదనియు, వివిధ పార్టీలకు ఒడంబడిక కుదిరినగాని స్వాతంత్ర్యము లభింపదనియు ముస్లిం లీగు పక్షమున హుస్సేన్ ఇమామ్ గారు చెప్పిరి.

ఈ నాటకం కట్టిపెట్టకూడదా?

ఇండియా ప్రభుత్వమునందలి భారతసభ్యులకును ప్రజాప్రతినిధి సభ్యులకును నానాటికి పెరుగుచున్న అభిప్రాయభేదము నేడు సభలో పరిస్ఫుటమయ్యెను. ఎసెంబ్లీ స్టేట్ కౌన్సిలు సభలలో గావింపబడు ఉపన్యాసములను ప్రభుత్వమువారు పరిశీలించి వానిలో కొన్ని భాగములను తొలగించుచున్నందుకు ఒకసభ్యుడు కోపావేశముతో అసమ్మతి దెలిపి, తమ ఉపన్యాసములను ప్రజలు చదువవలెనను ఉద్దేశ్యము ప్రభుత్వమువారికి లేనిచో, సభలనే మూసివేసి, ఈనాటకము నెంయకు కట్టిపెట్టగూడదని అడిగెను.

కావలెను

సర్కార్లు, కర్మాగారాలు, కడపజిల్లాలలో జీతము అలవెన్సులైన పనిచేయుటకు డిస్ట్రిక్టు అర్హనైజర్లు కావలెను.

ఆర్థికపరిస్థితానికి, తక్కువ ప్రీమియం రేట్లకు, పోటీమీదైన నిర్వహణానికి పేరుగాంచిన యీ కంపెనీతరపు పనిచేయుట అతి సులభము.

స్థానికమైన పరుకుబడి, భీమా వ్యాపారములో అనుభవము గలవారి వద్దనుండి దరఖాస్తులు కావలెను.

మా ప్రతినిధులు లేఖరోట్ల ఏజన్సీకై, సంపుకొను దరఖాస్తులుకూడా విచారించబడును.

వివరములకు:—

బ్రాంచి సెక్రెటరీ,
ఎంపైర్ ఆఫ్ ఇండియా
లైఫ్ అస్యూరెన్సు కంపెనీ,
లిమిటెడ్,
19, రామస్వామివీధి,
త్యాగరాయనగర్, మద్రాసు.

విక్టరీ
వెల్డింగ్
ఎలెక్ట్రోడ్సు

నెం. విఇ/1142 ధరల జాబితాకు వ్రాసుకొనుము.

అది మీకు పూర్తి వివరాలు తెల్పును.

మీకు కావలసినవాటన్నింటికి ఆర్డర్లను పంపుకొనుడు.

సోల్ ఏజెంట్లు:

మార్షల్ సన్సు అండ్ కో. (ఇండియా) లిమిటెడ్.

మెకానికల్ అండ్ ఎలెక్ట్రికల్ ఇంజనీర్లు,

మద్రాసు & బొంబాయి.

త్రిఫలా ఘృతం

స్త్రీలకు వక్షోజములు సంబంధిత మైన అనారోగ్యములు అన్నింటికి భారతదేశపు మాతృత్వానికి దొరకతగునది అమృత

ఆయుర్వేదాశ్రమము: మదరాసు

అమ్మకము

పెక్ మార్షల్ 16 ఎన్. హెచ్. పి. పార్టబుల్ స్టేషనరీ ఇంజను బాయిలరు ప్రస్తుతపు సర్టిఫికెట్లతో అమ్మబడును.
కృష్ణా మిల్సు,
ఆదోని, ఎం. ఆండ్. ఎస్. ఎం. రైల్వే.

కావలెను
సెకెండుహాండు పోర్టబుల్, అండ్ స్టాండర్డ్సు టైపురైటర్లు కావలెను బాగుగా పనిచేయు స్థితిలో నుండవలెను. టైపింగు నమూనా, ధరపట్టిక ఇతర వివరములు వ్రాసుకొనుడు.
ADDISON & CO., LTD.,
MADRAS.

ప్రకటనలు

పి. రాఘవయ్య, టి. నారాయణ శెట్టి, పి. రాఘవయ్య అండ్ కంపెనీ యను చిరునామాలతో జరుపుచుండిన వ్యాపారముల నుండి టి. నారాయణశెట్టి తొలగిపోయి వారి హక్కులనంతయు, మాకు సంక్రమింప జేసియున్నారు కాబట్టి యిదిమొదలు యెవరుగాని సదరు మా ధర్మములు తరఫున వారితోడి యెట్టి లావాదేవి చేసినను సదరు ధర్మములు పూచీకావని తెలియగలరు.
పి. రాఘవయ్య అండ్ కో.,
119, ఆదియప్పనాయకన్ వీధి, మద్రాసు.

ప్రస్తుతము ఫ్యుయ్యూరు పంచదార ఫ్యాక్టరీలో నడుపబడుచున్న ది. ఏ. జి. టెక్నిలాజికల్ యిన్‌స్టిట్యూటులో యుద్ధ టెక్నిషియన్సు తయారుచేయబడు దురు. ఫిట్టరు, బ్లాక్‌స్మిత్తు, కార్పెంటర్, ఎలెక్ట్రిషియను తదితర వృత్తులలో అనేక ఖాలీలుగలవు. తర్ఫీదు పొందదగువారు వారి స్వభావములలోగాని, ఆస్తులలోగాని పరిచయములుగలిగి 4 అ॥ 11 అం॥ పొడవు 100 పౌనులబరువు కలిగియుండి వయస్సు 18 కు తక్కువ కాకుండా మండవలెను తర్ఫీదుకాలములో నెల 1 కి రు. 24/- మొదలు 28 వరకు స్టైపెండు యివ్వబడును. తర్ఫీదుపొంద నభిలషించు వారు వెంటనే దిగువవారిని సంప్రదించవలెను.
నేడే ట్రైనింగులో చేరి దేశపరిశ్రమాభివృద్ధికి తోడ్పడుడు.
హోనరరీ కరస్పాండెంటు,
ది ఏ. జి. టెక్నిలాజికల్ యిన్‌స్టిట్యూటు, ఫ్యుయ్యూరు, కృష్ణాజిల్లా.

రూ. 1,000 లు పందెం
అద్భుతమైన పరిశోధన
మాజిక్ ఉంగరం
మాజిక్, కనికట్టువిద్యకూలంగా తయారు చేయబడిన యీ ఉంగరం అద్భుతమైన కార్యాలను చేస్తుంది. అపాయం, రోగం నుండి కాపాడుతుంది. దుష్టగ్రహ లేమి పని చేయలేవు. ప్రణయం, వ్యాజ్యాలు, సేవలలో జయంపొంది, మితిలేనిధనం ఆర్జించ గలుగుతారు. వేలకొలది ఈ ఉంగరం మాకు అందినవి. వెల రు 1-15-0 తు॥ పోస్టేజి వేరు. గుణంలేదని ఋజువుచేస్తే వెల వాపసు. 2 (2-80)
SHRI RATNAGIRI SWAMI,
P B. No. 282, (A.P.,) LAHORE

కుష్టు, బొల్లి వగైరా
మేహమచ్చల, బొక్కసవాయి వ్యాధులకు స్థిరంటి చికిత్స. క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో, (రిజిస్టర్డు) గోపాలపురం, కొవ్వూరు॥ జిల్లా.

శిరోజములను పెంచుటయు మెదడునకు చల్లదన మిచ్చుటయు ఓషధులతో చేయబడిన అపూర్వమగు తైలమిది.
విజయా కెమికల్సు, తిరువన్నామలై.

గంటలపంచాంగం

చిత్రభాను సం॥ ఫాల్గున బ॥ సప్తమి 1943 సం॥ మార్చి 28 ఆదివారం
ఆ॥ సూ॥ రా॥ 6-33 మూ॥ తె॥ 5-29 వర్జ్యం రా॥ 4-2 మొ॥ 5-32 కు.
బ॥ అష్టమి మార్చి 29 సోమవారం
సో॥ అ॥ సా॥ 6-15 పూ॥ సా॥ రా॥ 3-51 వర్జ్యం ప॥ 2-25 మొ॥ 3-54 కు.

ఆంధ్రపత్రిక
చిత్రభాను సం॥ ఫాల్గున బ॥ షష్ఠి
శనివారము

'అనర్థం'

నిన్న స్టేటు కౌన్సిలు సమావేశంలో సభానాయకుడైన సర్ మహమ్మద్ ఉస్మాన్‌గారి తలతిక్క ప్రసంగం విన్నతర్వాత 'రాజప్రతినిధి కార్యవర్గంలో భారతీయులుండటమే అనర్థంగా పరిణమించిం'ది కుంజ్రూ పండితుడు అనకతప్పిందికాదు. పరోక్షంలో చదివిన వారికే సర్ ఉస్మాన్‌గారి ప్రసంగం వెగటుపుట్టిస్తున్నప్పుడు ప్రత్యక్షంగా ఆ ప్రదర్శనాన్ని చూసిన కుంజ్రూ ప్రభృతులకు అటువంటి అభిప్రాయం కలగడంలో ఆశ్చర్యం లేదు. శ్రీ కాలికర్‌గారన్నట్టు ఉస్మాన్‌గారు ప్రజాప్రతినిధులై, ప్రజలకు ఉత్తరవాదులే ఐనట్లయితే ఇలాంటి అసంబద్ధప్రలాపం చేయ సాహసించేవారేనా? సాహసించినా ప్రజలు సహించేవారేనా? స్టేటు కౌన్సిలులో ప్రతికూలపక్ష సభ్యులు మాటిమాటికీ బ్రిటిషు ప్రభుత్వాన్ని ఆక్షేపించు తున్నందుకు సర్ ఉస్మాన్ సాహేబుగారికి అంతులేని విచారంకలిగింది. శాసనసభల్లో ప్రతికూలవర్గంయొక్క పని ప్రభుత్వచర్యలను ఆక్షేపించడమే గాని సమర్థించడం ఎన్నిటికీ కాదు. ప్రభుత్వచర్యలను విమర్శించి, ప్రజాక్షేమానికి విరుద్ధంగా తా మెంచినవానిని ప్రతిఘటించడం ప్రతికూలపక్షసభ్యుల కేర్పడివుండే చట్టసమ్మతమైన హక్కుల్లోవొకటి. ప్రజాస్వామిక ప్రభుత్వం అమలులో వుండే ప్రతిదేశంలో కూడా ప్రజాప్రతినిధులు ఈ హక్కును సంపూర్ణంగా చలాయిస్తారు. ప్రభుత్వం ప్రజాయత్తం కానట్టి భారతదేశంలో ప్రజల హక్కులను ఏమాత్రం ఏమరకుండా సంరక్షించవలసిన బాధ్యత ప్రజాప్రతినిధి సభ్యులపైన మరింత అధికంగా వుంటుంది. ప్రాథమికమైన ఈ పార్లమెంటరీ సంప్రదాయాన్ని సైతం విస్మరించి, సర్ మహమ్మద్ ఉస్మాన్‌గారు ప్రభుత్వాన్నాక్షేపించినందుకు ప్రతికూలవర్గంవారిని తప్పుబట్టడం తమ అజ్ఞానాన్ని బయటపెట్టుకోడం కాదూ? పోనీ, ప్రతికూలవర్గంవారు బ్రిటిషు ప్రభుత్వాన్ని ఆక్షేపించినందుకు అంతగా ఆక్రోశించిన సర్ ఉస్మాన్ సాహేబుగారు తాము సరసంగా యేమైనా ప్రవర్తించారా? కాంగ్రెసు పార్టీ నుద్దేశించి 'బ్రిటిషుకు ప్రతికూలురూ, జపానుకు అనుకూలురూ,' అని వర్ణించారు. 'ఆగస్టుమాసపు అల్లరులు ప్రారంభమై ఆరునెలలు గడిచిన పిమ్మట, ప్రభుత్వాన్ని వశపరచుకోటాని కిక కాంగ్రెసుకు అవకాశ మేమీ లేదని గ్రహించడం చేతనూ, మిత్రరాజ్యాల విజయాలకు ఇష్టంలేక పోవడంచేతనూ, ప్రభుత్వాన్ని లొంగదీయటానికై గాంధిగారు రుపవసించారనీ, భారత ప్రభుత్వం లొంగకుండా వుంటం చూసి 'గాంధిగారు ఉపవాసం నుంచి తెప్పరిల్లుకున్నారనీ కాంగ్రెసుమీదా, గాంధిమహాత్ముని మీదా హేయమైన, నీచాతినీచమైన అపనిందలు వేయటానికి వెనుదీయలేదు. బ్రిటిషు సామ్రాజ్యానికి మూలస్థంభాల్లో వొకటైన ఫీల్డు మార్షల్ స్మట్సు సైతం మహాత్ముణ్ణి శత్రుపక్షపాతి అనేవాళ్లు తెలివిమాలినవాళ్లన్నారు. 'ప్రభుత్వం పట్టనడలక పోవటంచూసి, మహాత్ముడు ఉపవాసంనుంచి తేరుకున్నాడ'న్న నీచారోపణను భారతజాతికి గర్భశత్రువుకూడా చేయనోపదు. అలాంటి అపయశస్సును సోదరదేశీయులొకరు తమకు తామే కట్టబెట్టుకొని, పాలకుల అనుగ్రహాన్ని బడయజూడటం దాస్య ప్రవృత్తిని సూచించడం లేదూ?

'ప్రజాస్వామికప్రభుత్వంలోనూ, పార్లమెంటరీ సంప్రదాయాల్లోనూ విశ్వాసం గలిగిన ప్రతికూలపక్ష సభ్యులు ప్రస్తుత ప్రభుత్వాన్ని ఆక్షేపిస్తూవున్నారనీ, పార్లమెంటరీ సంప్రదాయానుగుణ్యమైన ప్రజాస్వామికం ఇండియాలో పూర్వమెన్నడూ వుండలేదనీ, ఈ విధానం ఇంగ్లండునుంచి ఈ దేశంలో ప్రవేశపెట్టబడి పూర్తిగా అపజయం కాంచిందనీ సర్ ఉస్మాన్‌గారు అసందిగ్ధంగా వెల్లడించారు. పురాతన భారతచరిత్రను గురించి సర్. మహమ్మద్ ఉస్మాన్‌గారి పాండిత్యప్రకర్షపై మేమిక్కడ వ్యాఖ్యానం చెయ్యబోవడం లేదు. ఐనా, సర్. ఉస్మాన్ సాహేబుగారికి పార్లమెంటరీ సాంప్రదాయాల్లోనూ ప్రజాస్వామిక పరిపాలనం మీదనూ ప్రస్తుతం నమ్మకం వున్నదాలేదా అని మాత్రం అడుగుతున్నాం. ప్రజాస్వామికంలోనూ, పార్లమెంటరీ సంప్రదాయాల్లోనూ నమ్మకం లేనివారు ప్రస్తుత ప్రభుత్వ నిర్వహణకు అర్హులా అనర్హులా అని అడుగుతున్నాం. రాజప్రతినిధి లిన్‌లిత్‌గో ప్రభువున్నూ, బ్రిటిషు మంత్రివర్గమున్నూ సర్. ఉస్మాన్ సాహేబుగారి అభిప్రాయంతో ఏకీభవిస్తున్నారా అని అడుగుతున్నాం. కడకు భారతప్రభుత్వంలో ఇప్పుడున్న భారతసభ్యులందరూ ఉస్మాన్‌గారికి డిటో అనే వారేనా అని అడుగుతున్నాం. బ్రిటిషువారి వల్ల భారతదేశానికి ప్రసాదించబడిన మహావరాల్లో 'పార్లమెంటరీ సంస్థాపనల'ను వొకటిగా పేర్కొన్న సర్ ఉస్మాన్‌గారు ఆ పార్లమెంటరీ విధానంలోనే అవిశ్వాసాన్ని ప్రకటించడం వింతగాలేదూ? ఔను, పూర్వాపర సందర్భ పరిజ్ఞానాన్నిగాని, బాధ్యతాయుత చిత్తప్రవృత్తినిగానీ, సంస్కారవాసనలనుగానీ ఏనాడు ప్రదర్శించారు గనుక నేడివి లేకపోయినవే అని వింత చెందటానికి? ఇలాంటి వాక్ప్రదర్శనం చేసినందుకు సర్ మహమ్మద్ ఉస్మాన్‌గారు నిజంగా తమ్ము తామభినందించుకోవచ్చు.

వెంటనే విడుదల చేయాలి

సుప్రసిద్ధ కాంగ్రెసునాయకులూ మాజీ ప్రధాన పార్లమెంటరీ కార్యదర్శులూ అయిన శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు పంతులుగారు నిర్బంధంలో చాలా జబ్బుపడ్డారనీ, తరుచూ జ్వరం తగులుతున్నదనీ, దాదాపు 50 పౌనులతూకం తగ్గారనీ తెలుస్తున్నది. శ్రీ కాళేశ్వరరావుగారి ఆరోగ్యాన్ని గురించి నిజంగా ఆందోళనపడవలసిన పరిస్థితి యిది. మొన్నటిదినం భారతశాసనసభలో హోంమెంబరు రాజకీయ ఖైదీల తీర్మానానికి బదులుచెబుతూ 'సెక్యూరిటీ ఖైదీలలో ఎవరైనా ఉద్యమంలో పాల్గొనలేనంతటి జబ్బులో వున్నట్టయితే రాష్ట్ర ప్రభుత్వాలు అట్టివారిని విడుదల చేస్తవి' అన్నారు. శ్రీ కాళేశ్వరరావుగారి ప్రస్తుత అనారోగ్యస్థితినిబట్టి యోచించినా, వారి వయస్సును ఆలోచించినా వెంటనే వీరిని విడుదలచేయడం ప్రభుత్వం వారి విధి. మద్రాసు ప్రభుత్వం తమ విధిని నిర్వర్తిస్తుందని నమ్ముతున్నాం.

మారెత్ యుద్ధములో బ్రిటిషు సంరంభము

ఎల్ హమ్మామ్‌వద్ద ఒకస్థలమును పట్టుకొనిరి

లండను, మార్చి 26:—
మరల అష్టమ బ్రిటిషుసైన్యమునకు సంబంధించిన సైనికదళములు మారెత్ కోటల వరకు త్రోసికొనివచ్చినట్లు మిత్రమండలి ప్రకటనలో సూచనకలదు. కోస్తావద్ద ఈ కోటలవంక్తియొక్క ఉత్తరభాగము వంకకు ముంచుకువచ్చినట్లున్నది. శత్రువు ఎంత తీవ్రముగా ప్రతిఘటించుచున్నను బ్రిటిషువారు క్రమక్రమముగా ఆ ప్రతిఘటనమును అణచివేయగలరు. ఇంకను అష్టమ బ్రిటిషుసైన్యము తమ యావత్తుబలమును ఇచ్చట ఉపయోగించలేదు. కాని ఇంతవరకు అది గణించిన అనుభవమునుబట్టి ఎల్ అలామీనువద్ద జర్మనులకుండిన దుర్గరక్షణల కన్న వారి మారెత్ దుర్గరక్షణలు బలీయమైనవని చెప్పరచ్చును.

ఎల్ హమ్మామ్‌వద్ద ఒకస్థలము స్వాధీనం

ఎల్ హమ్మామ్‌కు నైరృతిగా ఒకచోటు బ్రిటిషువశమైనదని మిత్రమండలి ప్రకటన తెలుపుచున్నది. మారెత్ కోటలకును కోస్తాకును మధ్య కొలడిస్థలములను పట్టుకొని శత్రువు ఇంకను ప్రాకులాడుచున్నాడు.

జిగ్‌జావువద్ద పోరాటం

ఇది అరవనాటి యుద్ధము. జిగ్‌జావు పల్లపు ప్రదేశమువద్ద ఉభయుల సైనికదళం ఎదుటపడి పోరాడినపుడు బ్రిటిషువారే పైచేయి అనిపించుకొనిరి. ఈ పల్లపుప్రదేశము చాలా లోతైన గొయ్యియగుటచేత ఆ లోతును పూడ్చిన తర్వాతగాని దాటుటకు వీలుండదు. శత్రువు దారిపొడుగున ఉంచిన ప్రేలుడు మందుగుండులకన్న ఈ గొయ్యివల్లనే అష్టమ బ్రిటిషు సైన్యముయొక్క పురోగమనము ఎక్కువ ఆలస్యమగుచున్నది.

ఫ్రెంచి సేన

పాల్ ఎల్ జెరిడ్ పరస్సుకు ఉత్తరమున ఫ్రెంచిసేన మరికొంతస్థలమును తన స్వాధీనముక్రిందకు తెచ్చుకొనెను.

ఉత్తర ట్యూనీసియా

ఉత్తర ట్యూనీసియాలో మెజ్జెజ్ ఎల్ బాబుకు ఆగ్నేయమున ప్రథమ బ్రిటిషు సైన్యమునకు సంబంధించిన సైనికదళములు శత్రువుకు కొంతనష్టము కలిగించెను. దక్షిణ ట్యూనీసియాలోవలె ఉత్తర ట్యూనీసియాలోను ట్యూనీసియా మధ్యభాగములోను కూడ కొప్పయుద్ధము తలయెత్తరచ్చును.

అమెరికనులతో వెద్దయుద్ధము జరుగును

జపాన్ప్రదేశమునకు అమెరికనులు క్రొత్త సేనను తెప్పించినందువల్ల కొన్ని రోజుల వరకు వారితో ముమ్మరముగా యుద్ధము జరుగునని జర్మను రేడియో వెల్లడించెను.

డీగాల్ స్నేహప్రకటన

త్వరలో జీరోగారిని కలసికొందురు

లండను, మార్చి 25:—
స్వతంత్ర ఫ్రెంచిపక్షనాయకులగు డీగాలుగారు ఉత్తరాఫ్రికా ఫ్రెంచి సైన్యకమాండరగు జీరోగారిని త్వరలో కలసికొందురు. ఉభయులకు ఒడంబడిక కుదిరి ఫ్రెంచివారిలో ఐకమత్యమేర్పడునని డీగాల్‌గారు నేడు రేడియోద్వారా చెప్పిన వాక్యముల వల్ల విశదమగుచున్నది. వారిట్లు చెప్పిరి:—
"ఫ్రెంచివారందరు ఐకమత్యముతో మెలగెదరు. ఫ్రెంచి సామ్రాజ్యమంతయు ఒకే మాటపైనుండును. జాతీయైక్యతయే మా గొప్పతనమునకు శాశ్వత నిదర్శనము. జీరోగారు గొప్పవీరులు. ఉదాత్తాశయులు, త్వరలో వారిని నేను కలసికొందును."

డుబ్రూల్‌గారి రాజీనామా

జీరోగారి మంత్రివర్గమునకు అధిపతులగు డుబ్రూల్‌గారు తమపదవికి రాజీనామా యిచ్చిరి. వీరనిన డీగాల్‌గారి కిష్టములేదు. వీరి రాజీనామాఫలితంగా డీగాల్ జీరోగార్లకు పొత్తుకుదురుటకు క్రొత్త అవకాశ మేర్పడినది.

స్వంత ధాన్యం తెప్పించుకోవచ్చును

కొన్ని జిల్లాలకు మాత్రమే యీ సౌకర్యము

మదరాసు, మార్చి 27:—
తూర్పుగోదావరి, పడమట గోదావరి, కృష్ణ, గుంటూరు, నెల్లూరు దక్షిణ ఆర్కాటు, తంజావూరు, తిరుచినాపల్లిజిల్లాలనుండి చెన్నరాష్ట్రంలో యింకే యితరప్రాంతానికైనా ధాన్యంకాని బియ్యంకాని స్వంతంగా గలవారు కొన్ని మరతులకు లాబీ తెప్పించుకోవచ్చునని సివిలు సప్లయిసు కమిషనరు ఉత్తరువుచేసిరి.

భూస్వాములు తమభూములవద్ద కౌకమూరానయుండు వారికి యీ కరువు రోజులలో స్వంతబియ్యం తెప్పించుకొనితినే అవకాశం యింతవరకు లేకుండెను. ధాన్యం, బియ్యం ఎగుమతులను అన్నిజిల్లాలలోను ప్రభుత్వం వారు యిటీవల నిషేధించుటవలన చాలమంది యిక్కట్టులు పడుచుండిరి. అందుచే యిపుడీ ఉత్తరువు కావించబడెను.

దరఖాస్తు పంపవలసిన విధం

కమిషనరుగారి ఉత్తరువుప్రకారం, పైన పేర్కొన్న జిల్లాలనుండి స్వంత ఉపయోగార్థం ధాన్యంగాని బియ్యంగాని ఎగుమతిచేయ అనుమతికొరకు దరఖాస్తుదారుడు ఆ జిల్లాలో భూస్వామిగ రిజిస్టరయి యుండాలి. అతడు భూములున్న జిల్లాలోకాక యితర జిల్లాలో నివసించుచున్న భూస్వామి అయి యుండాలి లేదా, అటువంటి భూస్వామి అవిభక్తకుటుంబంలో సభ్యుడైనా అయియుండాలి. అతడు "ప్రైవేటు ఎగుమతిదారునిగ" రిజిస్ట్రేషను అగుటకు భూములున్న జిల్లాలో దరఖాస్తు పెట్టుకోవలెను. భూములు ఏగ్రామంలోఉన్నాయో సర్వేనంబరులతో గూడ తెలపాలి, ఎవరి పేరున రిజిస్టరయియున్నాయో తెలుపాలి, ఎంత సరకు ఎవరికి ఎక్కడికి ఎగుమతిచేయ అనుమతిపత్రం కావాలో తెలుపాలి. దరఖాస్తు రాగానే జిల్లా కలక్టరు గ్రామకరణం వద్ద విచారించి నిజం తెలుసుకొని పెర్మిటు జారీ చేయును. మూడు మణుగులకు మించని ఒక బస్తా బియ్యం లేక ర మణుగులకు మించని రెండు బస్తాలధాన్యం ఎగుమతి చేయుటకు మాత్రమే అనుమతి ఒసంగబడును. ఒక వ్యక్తికి నెలకు ఒక అనుమతి పత్రం తప్ప ఎక్కువయివ్వరు.

పర్మిట్ పద్ధతి

స్వంత ఉపయోగానికని చెప్పి రాష్ట్రం వెలుపలకు గూడ బియ్యం పంపబడుచున్నదున, అటువంటి తప్పు జరుగకుండుటకై, పెర్మిటుల పద్ధతి అనుసరించబడినది. నిజంగా తమ భూమిపంట తినే అభిలాష అవసరంగలవారికి సామాన్యమైన కుటుంబానికి ఒక నెలకు సరిపోయేటంత మాత్రం నెలకొసారే తెప్పించుకొనుటకుఅనుమతించబడెను. ఇట్లా తెప్పించుకొన్న సరకు వర్తకులచేతిలోనికిమారి రాష్ట్రంలో బియ్యంపంపకం సర్దుబాటు కంట్రోలు ఏర్పాటు లన్నింటికి భంగంకలిగినట్లు తెలిసినచో, యీ సౌకర్యం ఉపసంహరించబడును. పైగా యిటువంటి చిల్లర రవాణాలవల్ల రైల్వేలకు మితిమీరిన పనికలిగినను యీ సౌకర్యం లొంగించబడును. అని సివిలు సప్లయిసు కమిషనరుగారి ప్రకటనలోగలదు. అది త్వరలో గజెటులో ప్రకటించబడును. ఉత్తర ప్రత్యుత్తరాలు భూములున్న జిల్లాలలోని కలెక్టరులతో జరుపవలెను.

శ్రీ సత్యమూర్తిగారి ఆరోగ్యం ఆందోళనకరంగా వున్నది

మదరాసు, మార్చి 27:—
శ్రీ యస్. సత్యమూర్తిగారి ఆరోగ్యం కొన్ని రోజులపాటు ఆందోళన కరంగా నున్నట్లనువారి దేహంలోరక్తం ఎక్కువగా ఎక్కించాలని డాక్టర్లు అభిప్రాయపడుతున్నారు. అందుకుగాను రక్తమును ప్రజలు దానంచేసి ప్రాణాన్ని రక్షించాలని సత్యమూర్తిగారి, సతియునకూతురు లక్ష్మియును కోరుచున్నారు. తమ రక్తము దానంచేయదలచేవారు ఉదన 11 గంటలనుండి మధ్యాహ్నం 2 గంటలవరకు జనరలు ఆసుపత్రిలో నొసగవచ్చును.

ఉద్యోగమార్పులు

మద్రాసు, మార్చి 27:—
ఖా॥ బ॥ జె. అబ్దుర్రహీమాను సూపరింటెండెంటుగారు పోలీసు జిల్లా సూపరింటెండెంటుగారు ఏప్రిలు 15 నుండి 4 నెలలు సెలవొసంగబడిరి.
యం. వి. సుబ్రహ్మణ్యంగారు, చిత్తూరు జిల్లాకలెక్టరు మద్రాసు ప్రభుత్వ విద్యాశాఖ కార్యదర్శిగా యి. సి. వుద్దుగారి స్థానానికి నియమింపబడిరి.
జె. బి. బ్రౌను రివిన్యూబోర్డు 2 వ సభ్యులు ఏప్రిలు 1 వ తేదీనుండి 2 నెలలు సెలవొసంగబడిరి.
యఫ్. డబ్లియు, స్టీవర్టుగారు రివిన్యూబోర్డు ప్రథమసభ్యులుగను, జె. బి. ప్రీస్టీగారు, 2 వ సభ్యులుగను పనిచేయుదురు.

ఆఫీసర్ల సైనిక శిక్షణ దళం

కొయంబత్తూరులో టెక్నాలజీ కాలేజి

మద్రాసు సెనేటు నిర్ణయాలు

మదరాసు, మార్చి 26:—
మదరాసు విశ్వవిద్యాలయ సెనేటు వార్షికసభ సైన్‌ఫాన్సలరు డా॥ ఏ. లక్ష్మణస్వామి మొదలియారుగారి అధ్యక్షతను యీవాళ ఉదయం జరిగెను.

కీ॥ శే॥ లె॥ కి॥ సి. యం. సుబ్బరాయ యస్. యస్. సూర్యనారాయణశాస్త్రి, కే. యస్. వైద్యనాథయ్యరు, కే. యస్. రంగప్ప, ఇ. జే. కబ్‌జాన్, షేక్ మహ్మద్ లాల్ జాన్‌గార్లు (అందరు మాజీ సెనేటుసభ్యులు) మరణములకు విచారము తెలుపబడెను.

సైనికశిక్షణ

తరువాత వైస్ ఛాన్సలరు ఒక ప్రకటనలో యిట్లు తెలిపిరి.
యు. టి సి బదులుగా ఆఫీసర్ల సైనిక శిక్షణదళమొకటి ఏర్పాటుచేయాలని పలు యూనివర్సిటీలు చేసిన సూచనను ఇండియా ప్రభుత్వము ఆమోదించెను. తిరుచినాపల్లి యందు ప్రధాన కార్యాలయముతో రెండో మదరాసు దళము ను ఏర్పాటుచేయుటకు కూడా ఇండియాప్రభుత్వము అంగీకరించి యున్నది.

ఆఫీసర్ల ట్రేయినింగుదళము పారుగూర్లలోకూడా ఏర్పాటుచేసే విషయమై ఇండియాప్రభుత్వానికి విజ్ఞాపన గావింపబడి యున్నది.

టెక్నాలజీ కళాశాల

కోయంబత్తూరులో ఒక టెక్నాలజీ కాలేజి స్థాపించేవిషయమున ఒక స్కీమును ప్రభుత్వానికి నిజ్జిల్లాలో తెలుపబడెను. ఆ కాలేజి స్థాపించుటకు సెనేటు తీర్మానించెను.

వైమానిక శిక్షణ

వైమానిక శిక్షణతరగతి స్థాపించ తర్ఫీదు నొసగుటకు ఇండియాప్రభుత్వమునకు ఉద్దేశ్యమున్నది. తగినంత సంఖ్య విద్యార్థుల దొరికేయడల మదరాసులోను తిరుచినాపల్లిలోను యీ శిక్షణ తరగతులు ఏర్పాటు చేయబడును.

బడ్జెటు

1943-44 సంవత్సరం బడ్జెటును శ్రీ వి. కృష్ణస్వామి అయ్యరుగారు పాదించిరి.
కోయంబత్తూరు టెక్నాలజీ కాలేజికరూ 4 లక్షల శాశ్వత గ్రాంటు రూ 50 వేల ప్రతిసంవత్సరంగ్రాంటు రాబోవు సంవత్సరం నుండి యివ్వబడుటకు నిశ్చయింపబడెను
బడ్జెటు ఆమోదింపబడినమీదట సెనేటు సభ ముగిసెను.

బంగారు వెండి ధరలు

చెన్నపురి, మార్చి 27:—		1-0 గం.
సవరను 1-కి	(టోపుధర)	50-8-0
సవరను 1-కి	(చిల్లర ధర)	50-12-0
పెట్లా బంగారు	(తులం)	71-6-0
గోల్డు మూసా తులము 1-కి		70-14-0
సీమవెండి తులము 100-కి	(రేటు)	110-6-0
వెండి తులం 1-కి		1-2-0

అమెరికాలో ఈడెన్ ఉపన్యాసం

(1-వ పేజి తరువాయి)

